విశాల భారతి Real Talk
రియల్ టాక్

విశాల భారతి

www.vishalabharati.com
epaper.vishalabharati.com
ఆదివారం, హైదరాబాద్
08 ఫిబ్రవరి 2026

స్థిరాస్తి రంగంలో హైదరాబాద్ ప్రత్యేక స్థానాన్ని దక్కించుకుంది. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో ఆకాశాన్ని తాకుతున్న హై-రైజ్ టవర్లు, అవుటర్ రింగ్ రోడ్ వెంబడి రూపుదిద్దుకుంటున్న లగ్జరీ విల్లా టౌన్‌షిప్‌లు, సౌత్ హైదరాబాద్‌లో వేగంగా డిమాండ్ పెరుగుతున్న రెడీ టు మూవ్ రెసిడెన్షియల్ ప్రాజెక్టులు, నార్త్-ఈస్ట్ హైదరాబాద్‌ల్లో అఫర్డబుల్ నుంచి ప్రీమియం వరకు విస్తరిస్తున్న హౌసింగ్ కమ్యూనిటీలతో సమగ్ర వృద్ధి నగరాన్ని దేశంలోనే అత్యంత డైనమిక్ రియల్ ఎస్టేట్ మార్కెట్‌లలో ఒకటిగా నిలుస్తోంది.



# మల్టీ సెగ్మెంట్స్‌తో రియల్ దిక్సూచి

## హై-రైజ్‌ల నుంచి విల్లా టౌన్‌షిప్‌ల వరకు విస్తరిస్తున్న స్థిరాస్తి రంగం

### లగ్జరీ, మిడ్-ఇన్‌కమ్, అఫర్డబుల్ సెగ్మెంట్లలో పురోగతి

### హైటెక్స్ వేదికగా క్రెడాయ్ హైదరాబాద్ ప్రాపర్టీ షో

**విశాలభారతి, హైదరాబాద్ :**

2026లోకి అడుగుపెట్టిన హైదరాబాద్ స్థిరాస్తి రంగం లగ్జరీ, మిడ్‌ఇన్‌కమ్, అఫర్డబుల్ అనే మూడు ప్రధాన సెగ్మెంట్లలో శరవేగంగా దూసుకుపోతుంది. ఎండ్‌యూజర్లు, ఇన్వెస్టర్లు రెండు వర్గాలకు అనువైన అవకాశాలను అందిస్తోంది. మారుతున్న ట్రెండ్‌కు అనుగుణంగా నగరంలోని ప్రముఖ డెవలపర్లు తమ రెడీ టు మూవ్, ఆన్‌గోయింగ్ హైరైజ్, విల్లాలు, అప్‌కమింగ్ టౌన్‌షిప్‌లను ఒకే వేదికపై ప్రదర్శిస్తున్న క్రెడాయ్ హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్లో జరుగుతున్న హైదరాబాద్ ప్రాపర్టీ షో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. ఈ ప్రాపర్టీ షో వేదిక కేవలం ప్రాజెక్టుల ప్రదర్శనకే పరిమితం కాకుండా, హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్ వృద్ధి, పెట్టుబడి సామర్థ్యాన్ని, భవిష్యత్ వృద్ధి దిశలను ఒకే వేదికపై చూపుతోంది. ఓఆర్ఆర్ చుట్టూ అభివృద్ధి, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ విస్తరణ, మెట్రో & రోడ్డు కనెక్టివిటీతో డిమాండ్ అన్ని సెగ్మెంట్లలో పెరుగుతోంది. ఒకవైపు అల్ట్రా లగ్జరీ హైరైజ్‌లు, మరోవైపు మిడ్‌బడ్జెట్ రెడీ టు మూవ్ ఇళ్లు, ఇంకోవైపు విల్లాలు & టౌన్‌షిప్‌లు - ప్రతి బైయర్‌కు ఒక ఆప్షన్ అందుబాటులో ఉంది. ఈ నేపథ్యంలో రాజపుష్పా, గిరిధారి హోమ్స్, కాసాగ్రాండ్, ఆర్వీ నిర్మాణ్, జనప్రియా వంటి డెవలపర్లు తమ ప్రత్యేక సెగ్మెంట్లలో పోటీగా నిలుస్తున్నాయి. హైదరాబాద్ రియల్ ఎస్టేట్ "ఒకే మార్కెట్ కాదు - మల్టీ సెగ్మెంట్ ఈకోసిస్టమ్"తో బడ్జెట్, లొకేషన్, టైమ్‌లైన్ ఆధారంగా సరైన డెవలపర్, సరైన ప్రాజెక్ట్‌ను ఎంచుకునే వేదికగా నిలుస్తోంది.




## లగ్జరీ హై-రైజ్‌లకు రాజపుష్పా ఆధిపత్యం

నార్సింగి, కొకాపేట్, తెల్లాపూర్, మంచిరేవుల ప్రాంతాలు వెస్ట్ హైదరాబాద్ రియల్టీకి హార్ట్‌గా మారాయి. 50+ అంతస్తుల టవర్లు, భారీ క్లబ్‌హౌస్‌లు, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ సమీపం రాజపుష్పా ప్రాజెక్టులకు బలాన్నిస్తోంది.

### రాజపుష్పా రెడీ టు మూవ్ ప్రాజెక్టులు

- రాజపుష్పా రెగాలియా – గాచిబౌలి | 3 & 4 బీహెచ్‌కే
- రాజపుష్పా మెట్రోపియా – నల్లగండ | ప్రీమియం హై-రైజ్ లివింగ్
- రాజపుష్పా గ్రీన్‌డేల్ – తెల్లాపూర్ | విల్లాలు | సొల్డ్ అవుట్
- రాజపుష్పా ఆన్‌గోయింగ్ & అప్‌కమింగ్

- ప్రావిన్సియా – నార్సింగి - 2026 పోసెషన్
- ప్రిస్టినియా – కోకాపేట్ - 60,000 చ.అడుగుల క్లబ్‌హౌస్
- ఇంపేరియా / ఇన్ఫినా – హై-రైజ్ లగ్జరీ
- ప్రెసిడెంటియా, స్కైరా– అల్ట్రా లగ్జరీ సెగ్మెంట్

### మార్కెట్ విశ్లేషణ

₹1.2 కోట్లు పైబడిన సెగ్మెంట్‌లో హెచ్‌ఎన్ఐ ఇన్వెస్టర్లను దృష్టిలో పెట్టుకుని రాజపుష్ప ప్రాజెక్టులను నిర్మించింది.




## రెడీ టు మూవ్ గిరిధారి హోమ్స్

రాజేంద్రనగర్, కిస్మత్‌పూర్ ప్రాంతాలు గ్రీన్ బెల్ట్ లివింగ్‌కు కేంద్రంగా మారుతున్నాయి. ఓఆర్ఆర్ యాక్సెస్, తక్కువ డెన్సిటీ ప్రాజెక్టులు గిరిధారి హోమ్స్ ప్రత్యేకత.

### గిరిధారి హోమ్స్ రెడీ టు మూవ్ ప్రాజెక్టులు

- గిరిధారి ఎగ్జిక్యూటివ్ పార్క్ – 2 & 3 బీహెచ్‌కే
- గిరిధారి విల్లా ఆనిక్స్ – లగ్జరీ విల్లాలు
- గిరిధారి వ్యూ – 3 బీహెచ్‌కే

### గిరిధారి ఆన్‌గోయింగ్

- ప్రాస్పెరా కౌంటీ – విల్లాలు & విల్లా ప్లాట్లు

### మార్కెట్ విశ్లేషణ

ఫస్ట్ టైమ్ బైయర్లు, ఫ్యామిలీ ఎండ్-యూజర్లకు గిరిధరి ప్రాజెక్టులు హాట్ ఫేవరెట్. మిడ్-బడ్జెట్ రెడీ టు మూవ్ ఆప్షన్లలో సౌత్ హైదరాబాద్ లీడ్ తీసుకుంటోంది.

## అన్ని దిశల్లో విస్తరణ: ఆర్వీ నిర్మాణ్

సుస్థిరమైన సంస్థ 30ఏళ్లకు పైగా నిర్మాణ రంగ అనుభవంతో హైదరాబాద్‌లో నమ్మకమైన బ్రాండ్‌గా సుస్థిర వృద్ధితో ఆర్వీ నిర్మాణ సంస్థ దూసుకుపోతుంది. నగర నలువైపులా సరికొత్త ప్రాజెక్టులను నిర్మిస్తున్న ఈ సంస్థ ఆఫర్డబుల్, లగ్జరీ ప్రాజెక్టులను అందిస్తోంది.

### RV నిర్మాణ్ ముఖ్య ప్రాజెక్టులు

- RV కృషాంగ్ – రావిర్యాల | 4 బీహెచ్‌కే విల్లాలు
- సాయి వానమాలి (ఫేజ్–2) – మియాపూర్
- RV విభూమన్ – కొండపూర్ | గ్రీన్ లివింగ్
- RV ఉద్దీప్త – కర్మంఘట్
- RV సోమ్వృతా – కిస్మత్‌పూర్ | విల్లాలు




### మార్కెట్ విశ్లేషణ

లగ్జరీ + సస్టయినబుల్ డిజైన్ కోరుకునే ఫ్యామిలీ బైయర్లకు ఆర్వీ నిర్మాణ్ స్థిరమైన ఎంపిక.

## ఓఆర్ఆర్ చుట్టూ ప్రాజెక్టులు: కాసాగ్రాండ్

తమిళనాడు కేంద్రంగా ఉన్న కాసాగ్రాండ్, హైదరాబాద్‌లో లగ్జరీ విల్లాల సెగ్మెంట్‌పై ఫోకస్ పెంచింది. అవుటర్ సమీపంలోని ఫ్యూచర్ గ్రోత్ జోన్‌లలో భారీ పెట్టుబడులను ఆకట్టుకునేలా సరికొత్త ప్రాజెక్టులను మార్కెట్లోకి తీసుకువచ్చింది.

### కాసాగ్రాండ్ ప్రధాన ప్రాజెక్టులు

- హాన్‌ఫోర్డ్ – ORR సౌత్ | 4 BHK విల్లాలు | ₹3.20 కోట్లు+
- అత్తాపూర్ – 4 & 5 BHK లగ్జరీ విల్లాలు
- కొంపల్లి - గౌడవెల్లి – టౌన్‌షిప్ కాన్సెప్ట్
- మామిడిపల్లి – ప్రీమియం విల్లా లివింగ్

### మార్కెట్ విశ్లేషణ

రెడీ టు మూవ్ తక్కువైనా, లాంగ్ టర్మ్ క్యాపిటల్ అప్రిసియేషన్ కోసం ఇన్వెస్టర్లకు అనువుగా నిర్మిస్తోంది.







## అఫర్డబుల్ టూ ప్రీమియం వరకు: జనప్రియా అప్‌స్కేల్ హోమ్స్

40+ ఏళ్ల అనుభవంతో 40,000+ ఇళ్ల డెలివరీ ట్రాక్ రికార్డు కలిగిన జనప్రియా గ్రూప్... వినూత్న టెక్నాలజీ, నిర్మాణ ప్రాజెక్టులను ప్రీ-కాస్ట్ టెక్నాలజీతో వేగవంతంగా నిర్మిస్తోంది.

### జనప్రియా రెడీ టు మూవ్

- సిల్వర్ క్రెస్ట్ – సైనిక్‌పురి
- ఆలివ్ కౌంటీ – శ్రీరంగవరం
- యుటోపియా (ఫేజ్–2) – అత్తాపూర్

### జనప్రియా అప్‌కమింగ్

- నైల్ వ్యాలీ – మదీనగూడ
- సితారా – బడ్జెట్ ఫ్రెండ్లీ అప్‌స్కేల్
- న్యూ అప్‌స్కేల్ లాంచ్ – 2BHK బడ్జెట్‌లో 3BHK స్పేస్



విశాల భారతి Real Talk
రియల్ టాక్
విశాల భారతి
www.vishalabharati.com
epaper.vishalabharati.com
ఆదివారం, హైదరాబాద్
08 ఫిబ్రవరి 2026

# స్థిరాస్తి మార్కెట్ జోరు

## కొనుగోలుదారులతో హోరెత్తిన క్రెడాయ్ ప్రాపర్టీ షో

హైదరాబాద్ స్థిరాస్తి రంగానికి ఉన్న బలమైన డిమాండ్‌ను ప్రతిబింబిస్తూ హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో జరుగుతున్న క్రెడాయ్ హైదరాబాద్ ప్రాపర్టీ షో–2026 రెండో రోజున భారీగా సందర్శకులను ఆకర్షించింది. 'పర్మినెంట్ హో జావో' థీమ్‌తో మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న ఈ ప్రదర్శన నగర రియల్ ఎస్టేట్ మార్కెట్‌పై వినియోగదారుల విశ్వాసాన్ని పొందుతూనే ఉంది. క్రెడాయ్ హైదరాబాద్ వెల్లడించినట్లు ప్రాపర్టీ షో రెండో రోజున సందర్శకుల సంఖ్య తొలి రోజుతో పోల్చితే గణనీయంగా పెరిగింది. బిల్డర్లు–బయ్యర్ల మధ్య చర్చలు, ఆన్‌స్పాట్ కన్సల్టేషన్లు, ప్రీ-బుకింగ్‌లతో వాతావరణం వ్యాపారపరంగా చురుకుగా కనిపించింది.





### 300కు పైగా రేరా ప్రాజెక్టులు...

ఈ ప్రాపర్టీ షోలో 300కు పైగా రేరా ఆమోదిత రెసిడెన్షియల్, కమర్షియల్ ప్రాజెక్టులను మాత్రమే ప్రదర్శించారు. అపార్ట్‌మెంట్లు, విల్లాలు, ప్లాటెడ్ డెవలప్‌మెంట్లు, ఆఫీస్ స్పేస్‌లు వంటి వైవిధ్యమైన కేటగిరీల్లో పాత, కొత్త అభివృద్ధి కారిడార్‌లలోని ప్రాజెక్టులు ఒకే వేదిక కనువిందు చేస్తున్నాయి. కొనుగోలుదారులకు రిస్క్‌ను తగ్గిస్తూ... సరైన ప్రాజెక్టును సునాయాసంగా ఎంపిక చేసుకునేలా వీలు కల్పిస్తోంది.






### ఫైనాన్సింగ్ సపోర్ట్ – ట్రాన్సాక్షన్లకు బూస్ట్

ప్రజెంటింగ్ పార్ట్‌నర్ బ్యాంక్ ఆఫ్ బరోడాతో పాటు పలు బ్యాంకులు, హౌసింగ్ ఫైనాన్స్ సంస్థలు షోలో పాల్గొంటూ ఆన్‌స్పాట్ ఇన్-ప్రిన్సిపల్ హోమ్ లోన్ అప్రూవల్స్ సౌకర్యాన్ని కల్పిస్తున్నాయి. ఇది కొనుగోలుదారుల నిర్ణయ వేగాన్ని పెంచడమే కాకుండా, కన్వర్షన్ రేట్లు మెరుగుపడేందుకు దోహదపడుతోంది. ప్యానెల్ డిస్కషన్లలో టీజీఆర్‌ఈఆర్‌ఏ చైర్మన్ ఎన్. సత్యనారాయణ మాట్లాడుతూ, రెరా అనుమతి లేని అక్రమ ప్రీ-లాంచ్‌లపై కఠిన హెచ్చరికలు జారీ చేశారు. భారీ డిస్కౌంట్ల పేరుతో జరిగే అమ్మకాలు కొనుగోలుదారులకు దీర్ఘకాలిక రిస్క్‌గా మారతాయని ఆయన స్పష్టం చేశారు.

### అఫర్డబిలిటీపై ఫోకస్

'స్కైస్క్రేపర్స్ వర్సెస్ షెల్టర్స్' అంశంపై జరిగిన చర్చలో నగర జనాభాలో సుమారు 70 శాతం మధ్యతరగతి ఎదుర్కొంటున్న అందుబాటు గృహాల సమస్యపై దృష్టి సారించారు. నిర్మాణ సామాగ్రి ధరలు, భూమి వ్యయం పెరుగుతున్న ధరల నేపథ్యంలో కూడా గృహాలను అందించేలా నిర్మాణ సంస్థలు దృష్టిసారించాలన్నారు.

### సుస్థిర పట్టణాభివృద్ధి...

'గ్రీన్ మైల్స్ – క్లీన్ సిటీ' సెషన్‌లో హైదరాబాద్ వృద్ధి పర్యావరణహితంగా నగరం కొనసాగాలంటే డెవలపర్లు, ప్రభుత్వ యంత్రాంగం, పౌరులు కలిసి బాధ్యత తీసుకోవాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పారు. భవిష్యత్ ప్రాజెక్టుల్లో సుస్థిర ప్రమాణాలకు అనుగుణంగా ప్రాధాన్యం పెరుగుతుందన్న సంకేతంగా పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి. క్రెడాయ్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎన్. జయదీప్ రెడ్డి మాట్లాడుతూ, హైదరాబాద్ స్థిరాస్తి తొలి దశలో 5–6 రెట్లు ప్రాపర్టీ విలువలు పెరిగాయని, ప్రస్తుతం నగరం తదుపరి వృద్ధి దశలోకి ప్రవేశిస్తోందని తెలిపారు.ప్రెసిడెంట్-ఎలెక్ట్ బి. జగన్నాథ రావు హైదరాబాద్ గ్లోబల్ సిటీగా ఎదుగుతున్నప్పటికీ సాంస్కృతిక మూలాలను కాపాడుకుంటూ ముందుకు సాగుతోందని వ్యాఖ్యానించారు. జనరల్ సెక్రటరీ క్రాంతి కిరణ్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వంతో సమన్వయంగా మౌలిక వసతుల అభివృద్ధిని వేగవంతం చేయడంపై క్రెడాయ్ దృష్టి సారించిందని తెలిపారు.



# హైదరాబాద్ స్థిరాస్తి రంగంలో రామ్ పరుగులు

## నాణ్యత మరియు నమ్మకానికి మరో పేరు రామ్ డెవలపర్స్





**హైదరాబాద్, విశాలభారతి:**

నగర స్థిరాస్తి రంగంలో నాణ్యత, పారదర్శకతకు ప్రాధాన్యం ఇస్తూ వేగంగా ఎదుగుతున్న సంస్థల్లో రామ్ డెవలపర్స్ అండ్ కన్ స్ట్రక్షన్ ఒకటి. హైదరాబాద్ కేంద్రంగా 2016 నుంచి కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఈ సంస్థ, ఇప్పటివరకు 18 ప్రాజెక్టులను విజయవంతంగా పూర్తి చేసి, మరో 4 ప్రధాన ప్రాజెక్టులను నిర్మాణ దశలోకి తీసుకువచ్చింది. హైదరాబాద్‌తో పాటు బెంగళూరులోనూ దాదాపు 4 లక్షల చదరపు అడుగుల నిర్మాణ విస్తీర్ణంలో 250కు పైగా అపార్ట్‌మెంట్లు నిర్మించడం ద్వారా సంస్థ తన సామర్థ్యాన్ని చాటుతోంది.

**సంస్థ ఆవిర్భావం**

రాము వనపర్తి, మంజుల వనపర్తి స్థాపించిన రామ్ డెవలపర్స్ 2014 జనవరి 6న అధికారికంగా నిర్మాణ రంగంలో అడుగుపెట్టి... అంచెలంచెలుగా ఎదుగుతోంది. ఇండిపెండెంట్ భవనాలతో మొదలైన ఈ ప్రయాణం 2016-17 ఆర్థిక సంవత్సరం నుంచి హైదరాబాద్-సికింద్రాబాద్ జంట నగరాలు, అలాగే బెంగళూరు మెట్రోలో అపార్ట్‌మెంట్ ప్రాజెక్టుల వైపు దృష్టి సారించి సరికొత్త ప్రాజెక్టులను మార్కెట్లోకి తీసుకువచ్చింది.

**అనుభవమే బలం**

25 సంవత్సరాలకు పైగా నిర్మాణ రంగ అనుభవం కలిగిన మేనేజింగ్ డైరెక్టర్ రాము వణపర్తి నాయకత్వంలో సంస్థ ముందుకెళ్తోంది. అనుభవజ్ఞులైన ఆర్కిటెక్టులు, ఇంజినీర్లు, టెక్నికల్-నాన్ టెక్నికల్ బృందంతో అన్ని రకాల ప్రాజెక్టులను సమర్థంగా నిర్వహించే స్థాయికి సంస్థ చేరుకుంది.





RAAM DEVELOPERS
Building Communities

### పూర్తైన ప్రాజెక్టులు ప్రైమ్ లొకేషన్లలో లగ్జరీ టచ్

**RAAM MEADOWS - పంజాగుట్ట**
లొకేషన్: బంజారాహిల్స్ రోడ్ నెం.1 సమీపం, మెట్రో ఆనుకుని
ఫ్లోర్లు: స్టిల్ట్ + 5..... బిల్ట్-అప్ ఏరియా: 15,400 చ.అ.

**MAYFAIR AVENUES – చిక్కడపల్లి**
లొకేషన్: RTC క్రాస్ రోడ్స్, మెట్రో కారిడార్
ఫ్లోర్లు: స్టిల్ట్ + 5..... బిల్ట్-అప్ ఏరియా: 13,500 చ.అ.

**RAAM LEGACY MANOR – కాకతీయ హిల్స్, మాధాపూర్**
ఫ్లోర్లు: స్టిల్ట్ + 4..... బిల్ట్-అప్ ఏరియా: 9,800 చ.అ.

**RAAM MAYFAIR VISHBHA RESIDENCY – బండ్లగూడ**
ఫ్లోర్లు: స్టిల్ట్ + 5...... బిల్ట్-అప్ ఏరియా: 11,300 చ.అ.

**RAAM HEAVENS – ఎల్‌బీ నగర్**
ఫ్లోర్లు: స్టిల్ట్ + 5...... బిల్ట్-అప్ ఏరియా: 19,400 చ.అ.

**RAAM HEATHER CREST – పంజాగుట్ట**
ఫ్లోర్లు: సెల్లార్ + స్టిల్ట్ + 5....... బిల్ట్-అప్ ఏరియా: 25,700 చ.అ.

### భాగస్వామ్యం: శాంతా శ్రీరామ్ కన్స్ట్రక్షన్స్

**HABITAT – బేగంపేట**
ఫ్లోర్లు: స్టిల్ట్ + 5
బిల్ట్-అప్ ఏరియా: 16,800 చ.అ.

**CHANCELLOR – ఉల్సూర్, బెంగళూరు**
ఫ్లోర్లు: సెల్లార్ + గ్రౌండ్ + 4
బిల్ట్-అప్ ఏరియా: 12,800 చ.అ.

**ADVANTAGE – సీగేహల్లి, బెంగళూరు**
ఫ్లోర్లు: స్టిల్ట్ + 4
బిల్ట్-అప్ ఏరియా: 20,500 చ.అ.

**RAAM ENCLAVE – బేగంపేట**
ఫ్లోర్లు: స్టిల్ట్ + 4
బిల్ట్-అప్ ఏరియా: 14,100 చ.అ.

**RAAM RESIDENCY – పద్మారావ్ నగర్**
ఫ్లోర్లు: స్టిల్ట్ + 5
బిల్ట్-అప్ ఏరియా: 13,600 చ.అ.

**RAAM ABODE – మిర్జాలగూడ**
ఫ్లోర్లు: స్టిల్ట్ + 4
బిల్ట్-అప్ ఏరియా: 13,000 చ.అ.

**RAAM ROYAL MANSION – మాసబ్‌ట్యాంక్**
ఫ్లోర్లు: స్టిల్ట్ + 5
బిల్ట్-అప్ ఏరియా: 11,400 చ.అ.

### నిర్మాణ దశలో ఉన్న ప్రాజెక్టులు

**RAAM HABITAT – బీఎన్ రెడ్డి నగర్**
ఫ్లోర్లు: స్టిల్ట్ + 4
బిల్ట్-అప్ ఏరియా: 8,800 చ.అ.

**RAAM MANOR – గాజుల రామారం**
ఫ్లోర్లు: సెల్లార్ + స్టిల్ట్ + 5
బిల్ట్-అప్ ఏరియా: 39,500 చ.అ.

**RAAM AVENUES – మాధాపూర్**
ఫ్లోర్లు: స్టిల్ట్ + 5
బిల్ట్-అప్ ఏరియా: 11,600 చ.అ.
యూనిట్లు: 20 స్టూడియో అపార్ట్‌మెంట్లు

### విస్తరణ దిశగా అడుగులు

రెసిడెన్షియల్ రంగంతో పాటు ప్రభుత్వ, మౌలిక వసతుల ప్రాజెక్టుల వైపు అడుగులు వేస్తోంది రామ్ డెవలపర్స్. ఇందుకోసం ప్రత్యేక ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ విభాగాన్ని ఏర్పాటు చేసి, కాంట్రాక్టుల సాధనలో ముందడుగు వేసింది. ప్రైమ్ లొకేషన్లు, మెట్రో కనెక్టివిటీ, బ్రాండెడ్ నిర్మాణ సామగ్రి, లగ్జరీ ఫినిషింగ్‌తో రామ్ డెవలపర్స్ సంస్థ హైదరాబాద్ స్థిరాస్తి రంగంలో విశ్వసనీయ డెవలపర్‌గా తన స్థానాన్ని పదిలం చేసుకోంటుంది.